VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ :సోమవారం 21.09.2026

సంపుటి : 09 సంచిక : 100, పేజీలు : 8 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

అక్కాచెల్లెళ్ల మృతిపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి.. కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శ

ములుగు వెలుతురు సెప్టెంబర్ 20:

ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనోత్సవాలు నిర్వహించాలి

పోలీసులు సంయమనం పాటించాలి.. భక్తులకు సహకరించాలి: కేంద్ర మంత్రి బండి సంజయ్

నిమజ్జన ఏర్పాట్లపై పోలీసులు, మున్సిపల్ అధికారులతో సమీక్ష

కరీంనగర్, వెలుతురు, సెప్టెంబర్ 20:

కరీంనగర్‌లో గణేశ్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పుకార్లు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆదివారం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఏసీపీ వెంకటస్వామి, సీఐలు రామచంద్రరావు, సృజన్ రెడ్డి, తిరుమల్ తదితరులతో కేంద్ర మంత్రి సమావేశమయ్యారు. నిమజ్జనోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నిమజ్జనోత్సవాల్లో పోలీసులు అత్యంత సంయమనం, ఓర్పుతో వ్యవహరించాలని సూచించారు. భక్తులతో సమన్వయంతో వ్యవహరిస్తూ నిమజ్జనం సాఫీగా జరిగేలా సహకరించాలని కోరారు. పోలీసులకు లేదా భక్తులకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కావాలనే గొడవలకు పాల్పడి ఉత్సవాల ప్రశాంతతను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగితే అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను కోరారు.గతంలో కంటే ఈసారి గణేశ్ నిమజ్జనోత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు అధిక బడ్జెట్ కేటాయించామని బండి సంజయ్ తెలిపారు. భక్తులకు మంచినీరు, ఇతర కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం సంతోషకరమన్నారు.

'మోదీజీ వర్ధిల్లాలి' నినాదాలతో రక్తదాన శిబిరం

అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి రేకుర్తికి వెళ్లిన కేంద్ర మంత్రి.. మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంతో పాటు పలువురు నేతలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడాన్ని అభినందించారు.ప్రధాని మోదీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతోందని, ప్రజల జీవితాల్లో మార్పు వచ్చిందని బండి సంజయ్ పేర్కొన్నారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారని తెలిపారు. మోదీ నిండు నూరేళ్ల ప్రజాసేవలో కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

▶ మిగతా 2లో

దళితుల అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోదు

- దళితులకు, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌ది ..
- భూములు లాక్కోవడం కాంగ్రెస్ విధానం కాదు
- దళితుల భూములకు సంపూర్ణ రక్షణ..
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- విషప్రచారాన్ని నమ్మొద్దు
- రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టండి
- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

నేను బహుజనుల బాణాన్ని.. యువత యుద్ధ నినాదాన్ని: కవిత

- బహుజన రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గద్దె దించాల్సిందే
- సావిత్రిబాయి పూలే ఆశయాలతో మగ మహారాజులకు సవాల్ చేస్తున్న వీరవనితను
- ప్రజలు ఆశీర్వదిస్తే రేవంత్‌రెడ్డి, కేసీఆర్, మోదీలతో పోరాడుతా

కోస్గి, వెలుతురు, సెప్టెంబర్ 20:

తాను బహుజనుల బాణానని, యువత యుద్ధ నినాదాన్నని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. అంబేద్కర్ వాదాన్ని, పూలే ఆత్మగౌరవ నినాదాన్ని ముందుకు తీసుకెళ్తానని చెప్పారు.

గ్రామీణ ఉపాధి కల్పనలో కోదాడ మెగా జాబ్ మేళా మైలురాయి

- 350 కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన మంత్రి ఉత్తమ్
- 30 వేలకుపైగా రిజిస్ట్రేషన్లు.. 5,725 మంది అభ్యర్థుల షార్ట్‌లిస్ట్
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 20:

విద్యావంతులైన గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను చేరువ చేయాలన్న లక్ష్యంతో నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా విజయవంతమైంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో సుమారు 350 కంపెనీలు ఒకే వేదికపైకి రాగా, 30 వేల మందికిపైగా ఉద్యోగార్థులు నమోదు చేసుకున్నారు.

వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 5,725 మంది అభ్యర్థులు తదుపరి నియామక ప్రక్రియకు షార్ట్‌లిస్ట్ అయ్యారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి

నేతృత్వంలో సెప్టెంబర్ 19న నిర్వహించిన ఈ భారీ నియామక కార్యక్రమం గ్రామీణ నిరుద్యోగ సమస్యను ప్రధానాంశంగా తీసుకుంది.

సేల్ డీడ్‌లతో రిజిస్ట్రేషన్ సమస్యకు పరిష్కారం

- మధుయాష్కి గౌడ్‌కు కాలనీ సంక్షేమ సంఘాల కృతజ్ఞతలు
- స్వీట్లు తినిపించి హర్షం వ్యక్తం చేసిన బాధిత కాలనీవాసులు

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 20:

జీఓ 118 పరిధిలోని కాలనీల్లో రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం చూపుతూ పూర్తి యాజమాన్య హక్కులతో సేల్ డీడ్‌లు అందజేస్తున్న ప్రభుత్వ నిర్ణయంపై కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేసిన ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు స్వీట్లు తినిపించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఆదివారం ఉదయం బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీ వివేకానంద పార్క్, రాజీవ్ గాంధీ పార్కులను మధుయాష్కి గౌడ్ సందర్శించారు. మార్నింగ్ వాకర్స్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైదేహి

నగర్, బీఎన్ రెడ్డి నగర్, శ్రీపురం తదితర కాలనీలకు చెందిన సం క్షేమ సంఘాల ప్రతినిధులు ఆయన ను కలిసి కృతజ్ఞతలు తెలిపా రు. సమస్య పరిష్కారానికి సహకరించిన సీనియర్ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతి గణేష్ రెడ్డి, సీనియర్ నాయకుడు మకుటం సదాశివుడికి కూడా స్వీట్లు తినిపించారు.

బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

హైదరాబాద్‌లోని సుప్రసిద్ధ బాలాపూర్ గణేష్‌ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు ఆదివారం దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భాగ్యనగరంలో జరిగే గణేష్ నవరాత్రోత్సవాలు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందాయని, ప్రతి ఏటా వేలాది మంది భక్తులు ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తోందని పేర్కొన్నారు. లోకమాన్య తిలక్ ప్రారంభించిన గణేష్ ఉత్సవాలు నేడు దేశమంతటా విస్తరించి ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని కొనియాడారు.విశ్వవిఖ్యాతి గాంచిన బాలాపూర్ వినాయక మండపాన్ని ప్రతి సంవత్సరం వినూత్న నేపథ్యాలతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది పూరీ జగన్నాథ ఆలయ నమూనాతో అత్యంత వైభవంగా మండపాన్ని తీర్చిదిద్దడం

భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని ప్రశంసించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో తెలంగాణ సుభిక్షంగా, శస్యశ్యామలంగా వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఈ సందర్భంగా ఆయన గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు సేవా సంకల్ప అభియాన్ ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు తెలిపారు.నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సింది పోయి, దిగజారుడు రాజకీయాలకు

కేటీఆర్ వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధం..

- పాలమూరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం– మంత్రి వాకిటి శ్రీహరి

దేవరకద్ర వెలుతురు సెప్టెంబర్ 20:

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య, యువజనసేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి . దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాకల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి. .. కోమటిరెడ్డి వెంకరెడ్డి గారితో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడుతూ. ....ప్రాజెక్టుపై మాట్లాడే ముందు కేటీఆర్ ఒకసారి మనసాక్షిగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల చిరకాల స్వప్నమని, ఈ ప్రాజెక్టు ను పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

- ఏఐసీసీ ఇన్‌చార్జి సెక్రటరీ సచిన్ సావంత్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి ప్రత్యేక పూజలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

ఖైరతాబాద్ మహాగణపతిని మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ ఇన్‌చార్జి సెక్రటరీ సచిన్ సావంత్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతికి పూజలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం

ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు.

ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారని పేర్కొన్నారు.గత 72 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసానికి ప్రతీకగా ఖైరతాబాద్ మహాగణపతి ఉత్సవాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మహాగణపతిని ప్రార్థించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనోత్సవాలు నిర్వహించాలి

కమాన్ సర్కిల్‌లో ఆధార్ కేంద్రం ప్రారంభం

కమాన్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఆధార్ వివరాలను సక్రమంగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేయించాలని కోరారు.ఆధార్ అప్‌డేట్ ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే సమయంలోనూ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

వర్షంలోనూ గణేశ్ మండపాల సందర్శన

గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత కొద్దిరోజులుగా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు గణేశ్ మండపాలను బండి సంజయ్ సందర్శిస్తున్నారు. ఇటీవల సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. ఆదివారం కరీంనగర్‌లోని కాపువాడ, పాతబజార్, మంగళ్‌వాడ, మోచీనగర్ ప్రాంతాల్లో పలు మండపాలను సందర్శించారు. మధ్యాహ్నం వర్షం కురిసినప్పటికీ మండపాలను సందర్శిస్తూ భక్తులతో ముచ్చటించారు.

బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ...

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు సేవా సంకల్ప అభియాన్ ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు తెలిపారు. గత 25 ఎండ్లుగా (గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా) ఒక్క రోజు కూడా విశ్రాంతి తీసుకోకుండా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోదీ గారు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి పుట్టినరోజు సందర్భంగా గ్రామ గ్రామాన, బస్తీలలో ఆశీర్వాద దీపాలు వెలిగించి, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. సరూర్ నగర్, సైదాబాద్ డివిజన్ల పరిధిలో పెద్ద ఎత్తున రక్తదాన, అన్నదాన శిబిరాలు నిర్వహించారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.దేశం 'వికసిత్ భారత్' దిశగా దూసుకుపోతుంటే ప్రతిపక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సింది పోయి, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆయన సహచరులు ప్రధాని నరేంద్ర మోదీ గారి మాతృమూర్తిని ఉద్దేశించి చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ విధానాలపై పోరాడే దమ్ములేకనే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నీచమైన వ్యక్తిగత దూషణలకు దిగుతోందని ధ్వజమెత్తారు. ప్రధాని తల్లిని అవమానించడం అంటే దేశంలోని యావత్ మహిళా లోకాన్ని, మాతృమూర్తులందరినీ అవమానించడమేనని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

అక్కాచెల్లెళ్ల మృతిపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి.. కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శ

ములుగు వెలుతురు సెప్టెంబర్ 20:

ములుగు మండలం కాశీందేవిపేటలో నీటికుంటలో పడి మృతి చెందిన అహ్మద్ పాషా కుమార్తెలు సమ్యాన్, ఆసియా కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫోన్‌లో పరామర్శించారు. ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ఆస్పత్రిలో మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

గ్రామీణ ఉపాధి కల్పనలో కోదాడ మెగా జాబ్ మేళా మైలురాయి

- 350 కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన మంత్రి ఉత్తమ్
- 30 వేలకుపైగా రిజిస్ట్రేషన్లు.. 5,725 మంది అభ్యర్థుల షార్ట్‌లిస్ట్
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 20:

వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 5,725 మంది అభ్యర్థులు తదుపరి నియామక ప్రక్రియకు షార్ట్‌లిస్ట్ అయ్యారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి నేతృత్వంలో సెప్టెంబర్ 19న నిర్వహించిన ఈ భారీ నియామక కార్యక్రమం గ్రామీణ నిరుద్యోగ సమస్యను ప్రధానాంశంగా తీసుకుంది. భౌగోళిక దూరం, ఉద్యోగ సమాచార లోపం, ఆర్థిక పరిమితుల కారణంగా ప్రముఖ సంస్థలను చేరుకోలేకపోతున్న గ్రామీణ యువతకు స్థానికంగానే అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించారు.సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన యువత ఈ మేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాచార సాంకేతికత, ఫార్మా, తయారీ, వైద్య ఆరోగ్య రంగం, బ్యాంకింగ్, రిటైల్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన సంస్థలు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించాయి.గ్రామీణ కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నప్పటికీ, వారికి సరైన సమయంలో ఉద్యోగ సమాచారం అందడం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు పూర్తి చేసిన యువత ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, సంస్థలను సంప్రదించడం, ఇంటర్వ్యూల కోసం పదేపదే నగరాలకు వెళ్లడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఒక యువకుడి గ్రామ చిరునామా లేదా కుటుంబ ఆర్థిక పరిస్థితి అతని ఉద్యోగ అవకాశాలకు అడ్డంకిగా మారకూడదన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.అర్హులైన ఉద్యోగుల కోసం ఎదురు చూస్తున్న కంపెనీలు, తొలి అవకాశం కోసం నిరీక్షిస్తున్న గ్రామీణ యువతను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారి మధ్య ఉన్న అంతరాన్ని ఈ మేళా తగ్గించిందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, నైపుణ్యాలను నేరుగా సంస్థల ప్రతినిధుల ముందు ప్రదర్శించడంతోపాటు సంఘటిత రంగంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలపై అవగాహన పొందారని తెలిపారు.గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళా అనుభవానికి కొనసాగింపుగా కోదాడలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో చేపట్టారు. పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ఐదు జిల్లాల అధికార యంత్రాంగంతో ముందస్తుగా సమన్వయం చేసుకుని యువతను పెద్ద ఎత్తున సమీకరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ కార్యక్రమానికి సహకారం అందించాయి.జాబ్ మేళాలో పాల్గొన్న యువతను ఉద్దేశించి శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంలో కోదాడ మెగా జాబ్ మేళా రాష్ట్రంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఒకే వేదికపైకి సుమారు 350 కంపెనీలను తీసుకురావడం అసాధారణమైన ప్రయత్నమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి భారీ ఉద్యోగ మేళాలను నిర్వహించి యువత నివసిస్తున్న ప్రాంతాలకు చేరువలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఐటీ–పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రోడ్లు–భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులతో వారు మాట్లాడి, ఉద్యోగ అవకాశాలు పొందిన అభ్యర్థులను అభినందించారు.ఐదు జిల్లాల్లోని గ్రామీణ, పట్టణ శివారు ప్రాంతాలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంతోపాటు పరిశ్రమలు–ఉద్యోగార్థుల మధ్య ప్రత్యక్ష అనుసంధానానికి కోదాడ మెగా జాబ్ మేళా బలమైన వేదికగా నిలిచింది. అర్హత, ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువతకు కొత్త ఆశలు కల్పిస్తూ గ్రామీణ ఉపాధి కల్పనలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది.

దళితుల అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోదు

- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- విషప్రచారాన్ని నమ్మొద్దు
- రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టండి
- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని, వారి అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దళితుల భూములకు సంపూర్ణ రక్షణగా నిలుస్తుందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భరోసా ఇచ్చారు.రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాల క్రితం దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశీస్సులతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎప్పుడూ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు.దేశంలో, రాష్టం లో పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు.భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములు ఇచ్చి ఆ భూమిపై హక్కు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూముల పంపిణీ,అలాగే పోడు భూముల విషయంలో గిరిజనులకు సుమారు 2 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు. భూమిలేని వారికి భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ విధానం అని స్పష్టం చేశారు.దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు.అధికారంలోకి వస్తే దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిన దొరవారి మాటలు నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి తరఫున దళిత కుటుంబాలకు తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని “మీ అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది” అని ఆయన అన్నారు.భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని మంత్రి అన్నారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారని, తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.“ఎవరో ఏదో చెప్పారని భయపడాల్సిన అవసరం లేదు. మీ భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇస్తోంది. వాస్తవాలను తెలుసుకోకుండా ఎలాంటి విషప్రచారాన్ని నమ్మవద్దు. ” అని మంత్రి పేర్కొన్నారు.దళితులను రెచ్చగొట్టి వారి భూముల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే ప్రయత్నాలను అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు.దశాబ్దాలుగా భూములపై హక్కులు లేక ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమైన దళిత, గిరిజనులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.రీ–సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు.సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు.భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.దళిత, గిరిజనులకు వారి భూములపై హక్కులను కల్పించి మరింత పటిష్టం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంఅని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దళిత కుటుంబాలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది” అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

కేటీఆర్ వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధం..

దేవరకద్ర వెలుతురు సెప్టెంబర్ 20:

ప్రాజెక్టు పనులపై లెక్కలతో మాట్లాడేందుకు సిద్ధం

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎవరు ఎంత ఖర్చు చేశారు? ఎంత పని పూర్తి చేశారు? ఎన్ని పంపులు ఏర్పాటు చేశారు? ఎన్ని స్టేజీల పనులు పూర్తయ్యాయి? అనే అంశాలపై బహిరంగంగా లెక్కలు చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనులు ఏ స్థాయిలో జరిగాయో కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉందన్నారు. కేవలం ఒక మోటారు ఆన్ చేసి నీటిని చూపించి మొత్తం ప్రాజెక్టు పూర్తయిందని చెప్పడం అభివృద్ధి కాదని మంత్రి విమర్శించారు.

పాలమూరు ప్రజలు అమాయకులు కాదు

పాలమూరు ప్రజలు అమాయకులు కాదని, పాలమూరు యువతకు వాస్తవాలు తెలుసన్నారు. ఎన్నికల ముందు ఒక మోటారు ఆన్ చేసి నీళ్లు చూపించి ప్రాజెక్టు పూర్తయిందని చెబితే ప్రజలు నమ్మే రోజులు పోయాయని మంత్రి ఏద్దేవా చేశారు. ప్రాజెక్టును స్టేజీల వారీగా పూర్తి చేయడం, అవసరమైన పంపులు ఏర్పాటు చేయడం, పెండింగ్ పనులు పూర్తి చేయడం, అనుమతులు సాధించడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని మంత్రి తెలిపారు.

జూరాల నీటిపై రాజకీయాలు వద్దు

జూరాల నీటిని విచక్షణారహితంగా వినియోగించడం వల్ల భవిష్యత్తులో ఉమ్మడి పాలమూరు జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.జూరాల ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరు జిల్లాకు అత్యంత కీలకమైన నీటి వనరని, సాగునీటితో పాటు తాగునీరు, పశుపక్ష్యాదుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని

నీటిని శాస్త్రీయంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈరోజు రాజకీయ లబ్ధి కోసం నీటిని విడుదల చేసి రేపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి తీసుకురావద్దని మంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు.

కాళేశ్వరం పరిస్థితిపై కూడా కేటీఆర్ సమాధానం చెప్పాలి

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై మాట్లాడుతున్న కేటీఆర్, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై కూడా ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.ప్రాజెక్టులపై రాజకీయ విమర్శలు చేయడం సులభమని, కానీ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు తీసుకురావడం, నిధులు సమకూర్చడం, భూసేకరణ సమస్యలను పరిష్కరించడం, పనులు పూర్తి చేయడం అంత సులభం కాదన్నారు.

ప్రాజెక్టును పూర్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రైతులకు సాగునీరు అందించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై వాస్తవాలు, లెక్కలు, స్టేజీల వారీగా పనుల పురోగతిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.పాలమూరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని మంత్రి స్పష్టం చేశారు.

ఫాంహౌజ్ ఏమైనా టూరిస్ట్ కేంద్రమా?

- ప్రైవేట్ భూముల్లోకి వెళ్లే అధికారం మీకెక్కడిది?
- ఫాంహౌజ్ లో ప్రభుత్వ భూములుంటే వెంటనే స్వాధీనం చేసుకోండి
- అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా
- భూదోపిడీ జరిగితే ఆధారాలతోసహా బయటపెట్టండి
- భూముల స్వాధీనంతోపాటు క్రిమినల్ చర్యలు తీసుకోండి
- ప్రతిపక్ష పార్టీలు ఫాంహౌజ్ సందర్శిస్తే అర్థం చేసుకోవచ్చు
- అధికార పార్టీ ఫాంహౌజ్ ను సందర్శించడం విడ్డూరం
- 22ఏతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- అవసరమైతే న్యాయ పోరాటం చేస్తాం
- ఖైరతాబాద్ ఉప ఎన్నికను ఎదుర్కొనే దమ్ము కాంగ్రెస్ కు లేదు
- అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించింది
- ఉప ఎన్నికలొస్తే కాంగ్రెస్ ను రాజకీయ నిమజ్జనం చేయడం తథ్యం
- కాంగ్రెస్ మాకు పోటీ కానేకాదు
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్యే పోటీ
- గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుందాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్.
- మున్సిపల్ సిబ్బందికి ట్రై సైకిల్స్, ఫాగ్ మిషన్స్ అందజేసిన కేంద్ర మంత్రి

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 20:

కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ఫాంహౌజ్ భూముల సందర్శనకు వెళ్లడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. "ఫాంహౌజ్

ఏమైనా టూరిస్ట్ కేంద్రమా? అధికార పార్టీ నేతలు అక్కడికి వెళ్లడమేంది? ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి వెళ్లే అధికారం కాంగ్రెస్ నేతలకు ఎవరిచ్చారు? పాంహౌజ్ లో ఒకవేళ సర్కార్ భూములుంటే తక్షణమే వాటిని స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. ఆ విషయాన్ని వదిలేసి ఈ రాజకీయ డ్రామాలేంది?" అని మండి పడ్డారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు రూ.లక్ష కోట్ల భూదోపిడీ చేసినట్లు ఆధారాలుంటే డాక్యుమెంట్స్ తో సహా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలకు భయపడి కాంగ్రెస్ పార్టీ అనర్హత కేసులో స్టే కోసం సుప్రీంకోర్టుకు వెళ్లిందని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికలొస్తే కాంగ్రెస్ ను రాజకీయ నిమజ్జనం చేయడం తథ్యమని ఉద్ఘాటించారు. ఆదివారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి నూతనంగా కొనుగోలు చేసిన ట్రైసైకిల్స్, ఫాగ్ మిషన్స్ ను అందజేశారు. అనంతరం వారితో కలిసి మీడియాతో మాట్లాడారు. ముఖ్యాంశాలు...కరీంనగర్ లో చెత్త సేకరణ కోసం ప్రతి డివిజన్ కు ఒక ట్రై సైకిల్ ను మున్సిపల్ సిబ్బందికి అందజేస్తున్నాం. కొత్తగా కొనుగోలు చేసిన ఫాగ్ మిషన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. అదనంగా ట్రాక్టర్లను కొనుగోలు చేస్తున్నాం. కరీంనగర్ లో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించబోతున్నాం. రూ.17 కోట్లతో బయోమైనింగ్ పనులకు టెండర్లు మొదలు కాబోతున్నాయి. మరో రూ.80 యూసీఎఫ్ నిధులతో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులు చేపట్టబోతున్నాం. మరో 16 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్ మెంట్ పనులను ప్రారంభించబోతున్నం. కాంగ్రెస్ నేతల ఫాంహౌజ్ సందర్శన పెద్ద జోక్ కేసీఆర్ ఫాంహౌజ్ ఏమైనా టూరిజం కేంద్రమా?.ప్రైవేట్ భూములను సందర్శించడానికి మీకు అధికారం ఎక్కడిది. ప్రతిపక్ష పార్టీలు ఫాంహౌజ్ భూములను సందర్శిస్తే అర్థం చేసుకోవచ్చు. అధికారం మీ చేతుల్లోనే ఉంది కదా.. ఫాంహౌజ్ లో ప్రభుత్వ భూములుంటే అధికారులను పంపి స్వాధీనం చేసుకోండి. వాటికి సంబంధించిన ఆధారాలను సీఎం బయటపెట్టాలి.22ఏ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు 22ఏ ను తమకు అనుకూలంగా వాడుకున్నారు. 22ఏ సమస్యను పరిష్కరించకపోతే తదుపరి కార్యాచరణ చేపడతాం. అవసరమైతే న్యాయపరమైన పోరాటం చేస్తాం.కరీంనగర్ లో గణేశ్ నవరాత్రి నిమజ్జన

ఉత్సవాలను గతం కంటే ఘనంగా నిర్వహించబోతున్నం. గతంకంటే ఎక్కువ బడ్జెట్ ను ఈసారి కేటాయించాం. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత పవిత్రమైనవి. గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తితో నిష్టగా ఎవరు చేసినా సక్సెస్ అవుతారు. ఈసారి గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా కన్పిస్తుండటం హర్షణీయం.ప్రతి ఒక్కరూ భక్తియుత, ధార్మిక వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి. తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు. పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరుతున్నా. ప్రశాంతతగా మారుపేరు కరీంనగర్ అని నిరూపిద్దాం. అధికారులు, పోలీసుల నుండి ఏమైనా ఇబ్బందులుంటే మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను సంప్రదించండి. తప్పకుండా ఇబ్బందులను తొలగిస్తాం.ఖైరతాబాద్ ఉప ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఉప ఎన్నికల్లో పోటీ బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే ఉంటుంది. కాంగ్రెస్ ను జనం అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ మాకు పోటీ కానేకాదు.దానం నాగేందర్ తనను తాను ఖైరతాబాద్ వినాయకుడితో పోల్చుకోవడం ఆశ్చర్యం. వినాయుడిని చివర్లో నిమజ్జనం చేస్తారనే విషయాన్ని దానం నాగేందర్ గుర్తుంచుకుని జాగ్రత్త పడితే బెటర్. దానం నాగేందర్ నిండు నూరేళ్ల జీవించాలని కోరుకుంటున్నా. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ను రాజకీయ నిమజ్జనం చేయడం తథ్యం.

పాలమూరును దోచుకుని కేసీఆర్, కేటీఆర్ ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు: మంత్రి కోమటిరెడ్డి

- రైతుల ప్రస్తుత కష్టాలకు కేసీఆర్ పాలనే కారణం
- 7—8 నెలల్లో కరివేన రిజర్వాయర్‌కు నీరు.. వచ్చే జూలైలోగా కురుమూర్తి ఘాట్‌రోడ్ పూర్తి
- దేవరకద్రలో రూ.200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

వెలుతురు మదనాపురం/దేవరకద్ర, సెప్టెంబర్ 20:

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, తెలంగాణ సంపద దుర్వినియోగమైందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఆదివారం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దాదాపు రూ.200 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

రూ.200 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

మీనుగోనిపల్లి గ్రామంలో రూ.158.36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న HAM రహదారి పనులకు భూమిపూజ చేశారు. కౌకుంట్ల మండలం ఫర్దీపూర్—ముచ్చింతల్ మధ్య ఊకచెట్టు వాగుపై రూ.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. మదనాపురంలోని ఊకచెట్టు వాగుపై రూ.6 కోట్లతో పూర్తయిన హై లెవల్ బ్రిడ్జిని ప్రారంభించారు.

కురుమూర్తి ఘాట్‌రోడ్ వచ్చే జూలైలోగా పూర్తి

ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పట్టుదలతో మంజూరైన రూ.110 కోట్ల కురుమూర్తి దేవాలయ ఘాట్‌రోడ్ పనులను వచ్చే జూలై నాటికి పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

7—8 నెలల్లో కరివేన రిజర్వాయర్‌కు నీరు

ఉద్దండాపూర్ భూసేకరణ కోసం కలెక్టర్ ఖాతాలో రూ.560 కోట్లు జమ చేసినట్లు మంత్రి తెలిపారు. రాబోయే 7—8 నెలల్లో కరివేన రిజర్వాయర్‌ను నీటితో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలమూరు—రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పరిధిలో కరివేన రిజర్వాయర్‌కు ప్రాధాన్యం ఉంది.

'రైతుల కష్టాలకు కేసీఆరే కారణం'

కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే పాలమూరు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. జూరాల, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ సహా కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులను గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే రైతులకు ప్రస్తుత కష్టాలు ఉండేవి కావని అన్నారు.కృష్ణా జలాల విషయంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. ఇదే అంశాలను అసెంబ్లీలో ప్రశ్నిస్తామనే భయంతో కేసీఆర్ సభకు రావడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఇదే తరహా ఆరోపణలను మంత్రి ఇటీవల కూడా బహిరంగంగా చేశారు.

కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు

కేటీఆర్‌పై కూడా మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కుటుంబ రాజకీయాల ద్వారా ఎదగలేదని, తండ్రి పేరు చెప్పుకుని పదవులు పొందలేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కమిషన్ల కోసమే నిర్మాణాలు చేపట్టారంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు.

'తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ'

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల బలిదానాలను చూసి చలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ ఏర్పడిందన్న వాదనను మంత్రి తోసిపుచ్చారు.

సంక్షేమ పథకాలతో పేదలకు అండ

కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు అందిస్తున్నామని, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలతో పాటు ఆర్టీసీ బస్సులు, సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

మధుసూదన్‌రెడ్డికి 50 వేల మెజారిటీతో గెలుపు కోసం పిలుపు

దేవరకద్ర నియోజకవర్గానికి అధికంగా నిధులు తీసుకువచ్చి డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, కోర్టు భవనం వంటి అభివృద్ధి పనుల ను సాధించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో 50 వేల మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజలను కోరారు.

19 ఏళ్ల మౌనం_ _ _మద్దతు ప్రకటించగానే అరెస్టు

- బీజేపీ అసలు లక్ష్యం ఎవరు ? ప్రజాస్వామ్యం మోదీ ప్రభుత్వ సొత్తు కాదు!
- డా . రేఖ బోయలపల్లి వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 20:

ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేనప్పుడే అధికారంలో ఉన్నవారు ప్రత్యర్థుల గొంతులను కేసులు, అరెస్టులతో అణచివేయడానికి ప్రయత్నిస్తారు. నందిగ్రామ్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు మమతా బెనర్జీ మద్దతు ప్రకటించిన కొద్ది గంటల్లోనే, 19 ఏళ్ల నాటి కేసులో ఆయనను అరెస్టు చేయడం అనేక తీవ్రమైన అనుమానాలకు తావిస్తోంది.చట్టం తన పని తాను చేయాలి——కాంగ్రెస్ పార్టీ కూడా అదే కోరుకుంటుంది. కానీ చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలి. రాజకీయ పరిస్థితులను బట్టి పాత కేసులను బయటకు తీసి, ఎన్నికల సమయంలో ప్రత్యర్థి అభ్యర్థులను అరెస్టు చేయడం న్యాయపాలన కాదు; అది చట్టాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారనే అనుమానాన్ని బలపరుస్తుంది.మిలన్ ప్రధాన్‌పై కేసు నిజంగా అంత అత్యవసరమైనదే అయితే, గత 19 సంవత్సరాలుగా చర్య ఎందుకు తీసుకోలేదు? ఎన్నికల ప్రచారం ప్రారంభమైన తర్వాతే ఎందుకు వేగం వచ్చింది? మమతా బెనర్జీ మద్దతు ప్రకటించిన వెంటనే అరెస్టు జరగడం కేవలం యాదృచ్ఛికమా? ఈ ప్రశ్నలకు కేంద్రంలోని బీజేపీ నాయకత్వం, సంబంధిత వ్యవస్థలు దేశ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అభివృద్ధి, ప్రజాసేవ, విధానాలు, విశ్వాసం ఆధారంగా గెలవాలి. బెదిరింపులు, ఎంపిక చేసిన చట్టపరమైన చర్యలు, రాజకీయ కక్షసాధింపు ఆరోపణలకు దారితీసే అరెస్టులతో ప్రజల తీర్పును ప్రభావితం చేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం.ప్రతిపక్ష నాయకులను కేసులతో భయపెట్టవచ్చు——కానీ ప్రజల ఆలోచనలను బంధించలేరు. ఒక అభ్యర్థిని ప్రచారానికి దూరం చేయవచ్చు——కానీ కాంగ్రెస్ సిద్ధాంతాన్ని, కార్యకర్తల పోరాట స్ఫూర్తిని అణచివేయలేరు. ప్రతి రాజకీయ కక్షసాధింపు కాంగ్రెస్ కార్యకర్తల సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది.ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ నాయకత్వం గుర్తుంచుకోవాలి——ప్రజాస్వామ్యం ఎవరి వ్యక్తిగత సింహాసనం కాదు. రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. అధికారాన్ని కాపాడుకోవడానికి వ్యవస్థలను ప్రత్యర్థులపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారనే భావన కలిగించడం దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన పరిణామం.అధికారం

శాశ్వతం కాదు. కానీ అధికారంలో ఉన్నప్పుడు నెలకొల్పిన చెడు సంప్రదాయాలు దేశ భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. ప్రజల ఓటును గౌరవించండి. రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగానే ఎదుర్కోండి. ఎన్నికల క్షేత్రంలో అభివృద్ధితో పోరాడండి——కేసులు, బెదిరింపులు, అరెస్టులతో కాదు.మిలన్ ప్రధాన్ అరెస్టు జరిగిన సమయం, దాని వెనుక ఉన్న పరిస్థితులపై పారదర్శకమైన వివరణ ఇవ్వాలని, చట్టపరమైన ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా కొనసాగాలని డిమాండ్ చేస్తున్నాను.

ప్రజాస్వామ్యాన్ని బంధించలేరు- ప్రజల తీర్పును ఆపలేరు!

సేల్ డీడ్‌లతో రిజిస్ట్రేషన్ సమస్యకు పరిష్కారం

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 20:

జీఓ 118తో ఏళ్లుగా ఇబ్బందులు

కాలనీ వాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జీఓ 118 కింద ఇచ్చిన డీడ్ ఆఫ్ కన్వీయన్స్ కారణంగా బ్యాంకు రుణాలు పొందడం, మార్టిగేజ్, గిఫ్ట్ డీడ్‌లు చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. తమ సమస్యను మధుయాష్కి గౌడ్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత ఆయన న్యాయవాదిగా అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, జీఓలోని లోపాలను గుర్తించి ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారని పేర్కొన్నారు.ఆయన సూచనల మేరకు జీఓ 118లో మార్పులు చేసి పూర్తి యాజమాన్య హక్కులతో సేల్ డీడ్‌లు అందించే చర్యలు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సేల్ డీడ్‌లతో తమ ఆస్తుల విలువ కూడా గణనీయంగా పెరిగిందని కాలనీ వాసులు తెలిపారు.

పూర్తి యాజమాన్య హక్కులతో సేల్ డీడ్‌లు

మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సేల్ డీడ్‌లతో ప్రజలకు తమ ఆస్తులపై పూర్తి యాజమాన్య హక్కులు లభించడంతో పాటు వాటి విలువ కూడా పెరుగుతోందన్నారు. గతంలో డీడ్ ఆఫ్ కన్వీయన్స్ కారణంగా ఆస్తుల విక్రయం, గిఫ్ట్, మార్టిగేజ్, బ్యాంకు రుణాల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.డీడ్ ఆఫ్ కన్వీయన్స్‌కు బదులుగా పూర్తి యాజమాన్య హక్కులతో సేల్ డీడ్‌లు అందించడం ద్వారా ప్రజలు తమ ఆస్తులను ఎలాంటి అదనపు ఇబ్బందులు లేకుండా విక్రయించుకోవడం, గిఫ్ట్ చేయడం, మార్టిగేజ్ చేయడం, బ్యాంకు రుణాలు పొందడం సాధ్యమవుతుందని వివరించారు.

సంబంధిత ఆస్తులను 22–ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించే చర్యలు కూడా చేపడతామని ఆయన తెలిపారు.ప్రజల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో రిజిస్ట్రేషన్ల అంశంపై ప్రభుత్వ పెద్దలు, అధికారులతో నిరంతరం చర్చించి పరిష్కారం కోసం కృషి చేసినట్లు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.

తెలంగాణలో రిజిస్ట్రేషన్ వ్యవస్థకు సంబంధించిన సేవలు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ పరిధిలో కొనసాగుతున్నాయి

జగన్ కుటుంబానికి రూ.21.36 లక్షల ఆర్థిక సాయం

- దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా

వెలుతురు జగిత్యాల/ఎండపల్లి సెప్టెంబర్ 20:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గొల్లకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి పార్టీ అధిష్ఠానం, నియోజకవర్గ నాయకులు ఆర్థికంగా అండగా నిలిచారు.ఇటీవల అకాల మరణం చెందిన సింహాచలం జగన్ కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం తరఫున రూ.10 లక్షలు, ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సేకరించిన రూ.11. 36 లక్షలు కలిపి మొత్తం రూ.21.36 లక్షల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ధర్మపురి నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి సింహాచ లం

జగన్ చేసిన సేవలు మరువలేనివని అన్నా రు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. జగన్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేను బహుజనుల బాణాన్ని.. యువత యుద్ధ నినాదాన్ని: కవిత

కోస్గి, వెలుతురు, సెప్టెంబర్ 20:

తాను బహుజనుల బాణానని, యువత యుద్ధ నినాదాన్నని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. అంబేద్కర్ వాదాన్ని, పూలే ఆత్మగౌరవ నినాదాన్ని ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. సావిత్రిబాయి పూలే ఆశయాలతో నిటారుగా నిలబడి రాజకీయాల్లోని 'మగ మహారాజులకు' సవాల్ విసురుతున్న వీరవనితనని పేర్కొన్నారు. కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ప్రసంగించారు.బీఆర్ఎస్ బాణమని, కాంగ్రెస్ బాణమని కొందరు చేస్తున్న విమర్శలకు స్పందించిన కవిత.. తాను ఎవరి బాణం కాదని, బహుజనుల బాణానని స్పష్టం చేశారు. ప్రజలు ఆశీర్వదిస్తే రేవంత్‌రెడ్డి, కేసీఆర్, మోదీలతో పోరాడుతానని అన్నారు. ఎవరి అండ లేకుండానే ఒక మహిళ రాజకీయంగా ఎదగ గలదని నిరూపిస్తానని పేర్కొన్నారు.

ప్రజల కోసమే తెలంగాణ రక్షణ సేన

ఇన్నేళ్లుగా సాగిన పాలనతో ప్రజల బతుకులు ఎంతవరకు మారాయో ఆలోచించాలని కవిత కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. బాధ్యతారహిత రాజకీయాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు.ప్రజల కోసం కదనరంగంలో పోరాడే నాయకత్వం అవసరమని, అందుకే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేశానని తెలిపారు. ఈ పార్టీ తన కోసం, కొంతమంది నాయకుల కోసం కాదని, తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం ఏర్పాటు చేశామని చెప్పారు.

పాంచజన్యంతో ప్రజల జీవితాల్లో వెలుగులు

సమాజంలో అధర్మం పెరిగినప్పుడు శ్రీకృష్ణుడు పాంచజన్యాన్ని పూరించి ధర్మపోరాటానికి పిలుపునిచ్చారని, అదే స్ఫూర్తితో ప్రజల సమస్యలపై పోరాడతామని కవిత అన్నారు.తెలంగాణ ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. విద్య, వైద్యం కోసం ఎంత ఖర్చయినా వెనుకాడబోమన్నారు. తాను చిన్న పిల్లనని కొందరు విమర్శిస్తున్నారని, అయితే తాను ఒక తల్లినని, తల్లి హృదయంతో ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తున్నానని పేర్కొన్నారు.యువతను విశ్వసించి వారి వ్యాపార ఆలోచనలను ప్రోత్సహిస్తామని, బిజినెస్ ఐడియాల ఆధారంగా రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు అందిస్తామని ప్రకటించారు.

10 లక్షల ఎకరాలకు నీళ్లు.. లేదంటే పేరు మార్చుకుంటా

రైతులు యూరియా, విద్యుత్, నీరు, రైతు భరోసా, మద్దతు ధర కోసం ఇబ్బందులు పడుతున్నారని కవిత అన్నారు. సాగునీటి కోసం రైతులు అధికారుల వద్దకు వెళ్లి వేడుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.జూరాల నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని ఎత్తి పోసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం వినియోగించుకోవడం లేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే జూరాల నుంచి నీటిని ఎత్తిపోసి కొడంగల్, మక్తల్, నారాయణపేట నుంచి ఇబ్రహీంపట్నం వరకు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీని నెరవేర్చకపోతే తన పేరు మార్చుకుంటానని సవాల్ చేశారు.

'బలవంతుడినని సీఎం విర్రవీగుతున్నారు'

రాష్ట్రంలో సామాజిక న్యాయం లోపించిందని కవిత ఆరోపించారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా వివిధ సామాజిక వర్గాలకు అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని అన్నారు.లగచర్లలో లంబాడా మహిళలపై ప్రభుత్వం వ్యవహరించిన తీరు అన్యాయమని వ్యాఖ్యానించారు. మక్తల్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన టీచర్లు, రైతులపై రౌడీషీట్లు తెరిచారని ఆరోపించారు. కుమ్మెర గ్రామంలో చిన్నారి మృతి ఘటనలో ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు.ముఖ్యమంత్రి బలవంతుడినని విర్రవీగుతున్నారని, అయితే బలమైన సర్పం చలిచీమల చేతిలో చిక్కినట్లుగా ఆయనకు పరాభవం తప్పదని కవిత వ్యాఖ్యానించారు.

'బహుజన రాజ్యం కోసం కాంగ్రెస్‌ను గద్దె దించాలి'

తెలంగాణలో బహుజన రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గద్దె దించాల్సిందేనని కవిత పిలుపునిచ్చారు. బీసీలు, యువతకు తమ పార్టీలో రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమను ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు.

కొడంగల్‌లో ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు అడుగుతున్నారంటూ ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోనూ ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు అడుగుతున్నారని కవిత ఆరోపించారు. ఇంకా అనేక గ్రామాలకు తాగు, సాగునీరు అందడం లేదని అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విషయంలోనూ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరలేదని విమర్శించారు.గట్టు, కేటీదొడ్డి మండలాల్లో అక్షరాస్యత పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన కవిత.. విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఈ పరిస్థితిని మార్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కోస్గి సభలో గద్దర్ పాట

కోస్గి సభలో కవిత గద్దర్ పాట పాడి కార్యకర్తలు, ప్రజలను ఆకట్టుకున్నారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల తీరును ప్రస్తావిస్తూ 'భలే ఉంది మన అసెంబ్లీ' అంటూ గద్దర్ పాటను ఆలపించగా సభా ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.

'చంద్రబాబు, రేవంత్ తర్వాత నేనే సీఎం'

2009లో ఇదే కోస్గి కాలేజీ గ్రౌండ్‌లో టీడీపీ–మహాకూటమి తరపున చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయాన్ని కవిత గుర్తుచేశారు. ఆ సమయంలో తనతో కలిసి ప్రచారానికి వచ్చిన చంద్రబాబు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రులయ్యారని, తెలంగాణ ప్రజల ఆశీర్వాదం ఉంటే తాను కూడా రాష్ట్రాన్ని నడిపిస్తాననే విశ్వాసం ఉందని ఆమె అన్నారు.

కిక్కిరిసిన సభ ప్రాంగణం

కోస్గి కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరయ్యారు. కవిత సభా ప్రాంగణానికి చేరుకున్న సమయంలో కార్యకర్తలు 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు. హైదరాబాద్ నుంచి కోస్గి వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చారు. కోస్గి చౌరస్తాలో తెలంగాణ రక్షణ సేన జెండాను కవిత ఆవిష్కరించారు.



ఆరుట్ల వెంకటరమణ కాలనీలో గణేష్ నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్న వెంకటరమణ కాలనీ వ్యవస్థాపకుడు వెదిరె వెంకటరమణరెడ్డి వైయస్సార్ మాధగోనీ జంగయ్యగౌడ్

- వెంకటరమణ కాలనీ అభివృద్ధి కోసం నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది వెదిరె వెంకటరమణరెడ్డి

మంచాల వెలుతురు సెప్టెంబర్ 20:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వినాయక చవితి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెంకటరమణ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి నిమజ్జనం వేడుకల్లో పాల్గొ ని వినాయకుడికి ప్రత్యేకపూజలు చేసిన వెంకటరమణ కాలనీ వ్యవస్థాపకుడు వెదిరె వెంకట ర మణ రెడ్డి వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ ఈసందర్భంగా వెదిరె వెంకటరమణరెడ్డి మాట్లా డుతూ కాలనీ అభివృద్ధి కోసం నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు మఅ నంతరం వెంకట రమణ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వెదిరె వెంకటరమణ రెడ్డిని శాలువాతో ఘ నంగా సన్మానించి ఆ గణనాథుడి ప్రసాదం అందజేశారు అనంతరం వెంకటరమణ కాలనీ కమి టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు కార్యక్రమంలో వెంకటేశ్వరనగర్ కాల నీ పెద్దలు కొల్లోజు జంగాచారి వెంకటరమణ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు రావుల బీ రయ్య బుడిగల జంగయ్య కోరే బీరప్ప చిందం మల్లయ్య చిందం వెంకటయ్య లొంగరి దాసు దోమ సత్తయ్య రావుల వెంకటయ్య రావుల పర్వతాలు రావుల మల్లయ్య దొడ్డి ఐలయ్య కోరే శ్రీశైలం శ్రీకాంత్ చిందం సురేష్ దొడ్డి జంగయ్య నీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

ఆరుట గ్రామంలో నిషేధిత కూల్ డ్రింక్స్ బాటిల్ ప్రత్యక్షం పరిశీలించిన ప్రజాసంఘాల నాయకుడు భాస్కర్

- నిషేధిత కూల్ డ్రింక్స్ బాటిల్ ఆరుట్ల గ్రామంలో పడవేసిన కూల్ డ్రింక్స్ కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్

మంచాల వెలుతురు సెప్టెంబర్ 20:

ఆరుట్లలో నిషేధిత కూల్ డ్రింక్స్ బాటిల్లను పరిశీలిస్తున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్

ఆరుట్ల గ్రామంలో ప్రత్యక్షమైన నిషేధిత కూల్ డ్రింక్స్ బాటిల్స్

మంచాల మండలం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇబ్రహీంపట్నం వెళ్లే రహదారి ప క్కన పడమటి పడమటి చెరువు కట్టపై గుర్తుతెలియని వ్యక్తులు పడవేసిన నిషేధిత కంపనీకి సంబంధించిన కూల్ డ్రింక్స్ బాటిల్ ప్రత్యక్షం ఈవిషయము స్థానికుల ద్వారా తెలుసుకున్న ఇబ్ర హీంపట్నం నియోజ కవర్గం ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ కూల్ డ్రింక్స్ బాటి ల్ ఉన్న ప్రదేశానికి వెళ్లి కుప్పలుగా పడి ఉన్న నిషేధిత కూల్ డ్రింక్స్ బాటిల్లను పరిశీలించారు ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు కూల్ డ్రింక్స్ చిన్న బాటిల్స్ ఇంచుమించుగా చాలా బాటిల్స్ పర వేయడం జరిగింది ఇది ప్రభుత్వానికి సంబంధించి బాటిల్ పై ఎలాంటి ఆమోద ముద్రలేదు ఇవి పంజాబ్ రాష్ట్రంలో తయారైనట్టుగా చూస్తే తెలుస్తుంది ఇవి చుట్టుప క్కలున్న వ్యక్తులు గాని ఎవరైనా దీని తాగిన యెడల పిల్లలు కూడా చాలా ప్రమాదకరం ప్రాణహాని కలిగి ఉన్నది దీనిపైన ప్రజాసంఘాల అ ధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ ప్రజాగళం పరిశీలించి తక్షణమే గ్రామ సిబ్బంది అయినా లేదా ప్రభుత్వ మైన పోలీస్ శాఖ వారైనా ఇక్కడ ఉన్న బాటిల్స్ కంపెనీ మీదచర్య తీ సుకోవాల్సిం దిగా విజ్ఞప్తి చేశారు చర్య తీసుకుని అక్కడ బ్యాటిల్ లేకుండా చూసుకోవలసిందిగా విజ్ఞప్తి చే స్తున్నాం ఈకార్యక్రమంలో కొండిగారి శంకరయ్య అస్మత్ పూర్ గ్రామవార్డుసభ్యుడు కాల జయ ప్రసాద్ మంకు సురేష్ కొండిగారి బుగ్గ రాములు అలువాల మల్లయ్య నూకం నరసింహ చిందం జంగయ్య ప్రసాద్ యాదయ్య మంకు సురేష్ తాళ్ళప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి

- సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి: డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి సెప్టెంబర్ 20 వెలుతురు:

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కైతలాపూర్, గాయత్రినగర్, బేగంపేట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. మండపాల్లో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. శంకర్ నాయక్, కైలా, ఇమ్ము బాండ్, సుంకన్న, రాధా బేగంపేట్, రాకేష్ బేగంపేట్, నితీష్ గౌడ్ తదితరుల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించిన వారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కాలనీల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటిచెప్పేలా నిర్వహిస్తున్నారని అన్నారు. గణేష్ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటోందని తెలిపారు. పూజలు, అన్నదాన కార్యక్రమాలతో మండపాలు భక్తులతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డా. సత్యం శ్రీరంగం అన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా మరింత విజయవంతంగా ముందుకు సాగాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ–బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, టోచర్, నర్సింగరావు, జైపాల్, విట్టల్ రెడ్డి, మొయినుద్దీన్, కనకయ్య ముదిరాజ్, చంద్రకళ, శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, సుధీర్‌తో పాటు వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కురుమ నగర్ ఫేజ్ 3 లో ఘనంగా వినాయక పూజలు , మహా అన్నదానం!

ఉప్పల్ వెలుతురు సెప్టెంబర్ 20:

కురుమ నగర్ ఫేజ్ 3 లో ఆదివారం రోజున ఉదయం వినాయక చవితి వేడుకల్లో భాగంగా గణపతి హోమం, కుంకుమ అర్చన మరియు అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ పవిత్ర వేడుకల్లో స్థానిక ప్రజలు మరియు భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా k, విశిష్ట అతిథులుగా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఫణింద్ర, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మరియు బీజేపీ సీనియర్ నాయకులు కొల్లు బలరాజ్, గౌరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, బోరెంపెట్ మురళి, విటల్ తదితరులు పాల్గొని స్వామివారి ప్రత్యేక కృపకు పాత్రులయ్యారు.అదేవిధంగా కురుమ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు నోముల మైసయ్య , అబ్బయ్య ,నరసింహ,మరియు సంఘ సభ్యులు భాస్కర్, శ్రీను, సుధీర్, వనేష్, దయాకర్, మధు, సాగర్, వెంకటేష్, జశ్వంత్ కుమార్, వర్షిత్, సాకేత్, చెర్రీ తదితరులు ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.హోమ పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత విచ్చేసిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్ర మం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేశారు.

బొజ్జ గణపతి సన్నిధిలో ఘనంగా అన్నదానం

- భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి సెప్టెంబర్ 20 వెలుతురు:

కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ బొజ్జ గణపతి స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బొజ్జ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి కూకట్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి వినా యక భక్త బృందం కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణపల్లి సూర్యారావు, చౌదరి నర్సింగరావు, నాయినేని పద్మారావు, చౌదరి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న మేకల శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు,సెప్టెంబర్ 20 (వెలుతురు):

మండలంలోని వెలగలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మదనాపురం కాలనీలో శ్రీ కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుడి శోభాయాత్రలో బీఆర్ఎస్ నాయకుడు మేకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సురిగి రవి,తాందారి లింగస్వామి,సురిగి లింగస్వామి,బక్క భాస్కర్,సురిగి నాగరాజు, ఈదులకంటి సైదులు, బక్క సందీప్, దాము అంజయ్య, బక్క సతీష్, బక్క భరత్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

వినాయకుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..

కూకట్ పల్లి సెప్టెంబర్ 20 వెలుతురు:

వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వినాయక హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ కాలనీల్లో భక్తిశ్రద్ధలతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వినాయకుని ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. పురంధర్ రెడ్డి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు కూడా ప్రసాదాలను పంపిణీ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకుడు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు వినాయక మండపానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను కూడా జే. పురంధర్ రెడ్డి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదర్‌నగర్ మాజీ కార్పొరేటర్ ఎన్. శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు ఎన్. చంద్రకాంతరావు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, చందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సుధాకర్, శ్రీధర్, సూర్యనారాయణతో పాటు గణేష్ యూత్ కమిటీ సభ్యులు నందు, రిత్విక్, అశ్విత్, రోహిత్, కళ్యాణ్ మహిళా భక్తులు మంజుల, సుభాషిణి, అన్నపూర్ణ, కుమారి, లక్ష్మి , సునీత, ఆశ, కరుణ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలి: రోజా దేవి

కూకట్ పల్లి సెప్టెంబర్ 20 వెలుతురు:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్, కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులను రోజా దేవి అభినందించారు. పండుగలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వినాయక మండపాల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పారిజాత నర్సింహ రెడ్డి దంపతులు

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 20:

రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన పారిజాత నర్సింహ రెడ్డి దంపతులు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు.. అన్నదానంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత

- గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

కూకట్ పల్లి సెప్టెంబర్ 20 వెలుతురు:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను జిల్లా గణేష్ నేత సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం కాలనీవాసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి ఆదివారం కావడంతో ఉమ్మడి ఆల్విన్ కాలనీ పరిధిలోని పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా గణేష్ నేత తెలిపారు. ఆయా మండపాల నిర్వాహకులు తనను విశిష్ట అతిథిగా ఆహ్వానించడం ఆనందంగా ఉందని, గణనాథుని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తులను ఏకతాటిపైకి తీసుకువస్తాయని, పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ వాసులు, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

గుండాల మండల కేంద్రంలో ఘనంగా రక్తదాన శిబిరం

గుండాల, సెప్టెంబర్ 20 (వెలుతురు):

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవా ప్రస్థానంలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంపర్క్ కార్యక్రమంలో భాగంగా గుండాల మండల కేంద్రంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. సుమారు 40 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత సేవా కార్యక్రమాల్లో మరింతగా భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవా ప్రస్థానంలో దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో బీజేపీ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువత కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు."రక్తదానం – మహాదానం" అనే స్ఫూర్తితో సుమారు 40 యూనిట్ల రక్తాన్ని దానం చేసిన యువకులు, స్వచ్ఛంద కార్యకర్తలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి, కడియం రామచంద్రయ్య, జిల్లా సేవా సంపర్క్ ప్రముఖ్ రుద్రూర్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనరసయ్య, గుండాల మండల అధ్యక్షులు పింగళి విజయభాస్కర్

రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు, శిబిర నిర్వాహకులు రొయ్యల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల అధ్యక్షుడు వెంపటి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల సాయితేజ, కోశాధికారి పరమేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, మండల కార్యదర్శి పంజాల బాల్రాజ్, బీజేవైఎం జిల్లా నాయకులు మచ్చ వివాకర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి బొడ్డుపల్లి రేణుక, బీజేపీ సీనియర్ నాయకులు బాలకృష్ణ, కిషోర్, అవినాష్ రెడ్డి, నరేష్, అవిరెండ్ల సతీష్, సోమన్న, సాయి, నరేష్, శివ, రొయ్యల రామకృష్ణ, ప్రవీణ్, రాజు, శివారెడ్డి, గొల్లపల్లి సురేష్, బండి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గంగోరిగూడెంలో ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్న బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్

- **గ్రామ ప్రజల సుఖసంతోషాలు, పంటల సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు.**

మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 20:

గంగోరిగూడెం, మునుగోడు:

గంగోరిగూడెం గ్రామంలో కనకదుర్గ యూత్, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ గ్రామస్తులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పానుగంటి విజయ్ గౌడ్ మాట్లాడుతూ..."విఘ్నాలను తొలగించి జ్ఞానం, శాంతి, సంతోషాలను ప్రసాదించే గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలి. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలి అని అన్నారు. రైతులు పండిస్తున్న పంటలు సమృద్ధిగా పండాలి, రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కాలి. గ్రామంలో ఎలాంటి కష్టాలు, విఘ్నాలు లేకుండా ప్రజలందరూ ఆనందంగా జీవించాలని గణనాథుని ప్రార్థించారు. యువత భక్తితో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. పండుగలు మనలో భక్తిని మాత్రమే కాకుండా ఐక్యతను, ఆత్మీయతను పెంచాలి" అని అన్నారు. ఈ

కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కొంపల్లి కిరణ్ గౌడ్ ,గోపగొని అమరేందర్ గౌడ్ , గోపగొని దిలీప్ గౌడ్ ,కొంపల్లి సైదులు ,యాస గోవర్ధన్ రెడ్డి,గోపగొని వెంకన్న,గోపగొని కరుణాకర్ ,గోపగొని సందీప్ ,జనగాం శ్రీకాంత్ ,జనగాం శివ,బొంత వెంకటేష్ ,ఈర్ల లింగ స్వామి,గోపగొని దినేష్ ,బొంత యోగి ,కనకదుర్గ యూత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముశిపట్ల లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక

మోత్కూర్, సెప్టెంబర్ 20,వెలుతురు న్యూస్ :

మోత్కూరు మండల ముషిపట్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పైళ్ళ నర్సిరెడ్డి అధ్వర్యంలో ముషిపట్ల నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా బుషిపాక రమేష్ ,ఉపాధ్యక్షులుగా కొల్లూరి మల్లయ్య, కార్యదర్శిగా మద కాశీం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బుషిపాక రమేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండా సత్తయ్య , ఉప సర్పంచ్ నోముల అంజయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లు రమేష్, చేవెళ్లి బీరయ్య★యూత్ కాంగ్రెస్ మండల

అధ్యక్షులు ఎర్రానీపల్లి సందీప్ వార్డు మెంబర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

మోత్కూరు, సెప్టెంబర్ 20, వెలుతురు :

విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజల జీవితాలలో అన్ని విఘ్నాలు తొలగిపోయి ప్రతి ఒక్కరు చేపట్టే కార్యాలు నిర్విఘ్నంగా సాగాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న అన్నారు. ఆదివారం సాయంత్రం మున్సిపల్ కేంద్రంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద పల్లెర్ల వెంకన్న అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సతీష్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల

సోమిరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు చౌగోని సత్యం, , రవీందర్ రెడ్డి, బండారు ప్రసాద్, మెంట నగేష్ బోల్లేపల్లి శ్రావణ్ కుమార్, పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మోత్కూర్, సెప్టెంబర్ 20, వెలుతురు :

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చొరవతో మంజూరైన రూ.3,88,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆదివారం 10 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంజూరు చేయించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులు గుంటి అనూష ఉపేందర్, కనుకు ధనలక్ష్మి నాగరాజు, షేక్ రాఫీత్,దేవర మధు, జిట్టా పద్మ , ఎల్లంల మల్లమ్మ, పగిడిపల్లి రాములు, నర్రె శ్రీశైలం , గిరకత్తుల శోభన్‌బాబు లకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో

మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్నగౌడ్, బీసు శ్రీకాంత్‌గౌడ్, మెంట రమణ నాగేష్, కురుమళ్ల ప్రమీల రాములు, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు అవిశెట్టి మధు, నాయకులు బొల్లెపల్లి శ్రావణ్, బీసు రాహుల్, బీసు వెంకటేష్, యోగానందం తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 14 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపిక

మోత్కూర్, సెప్టెంబర్ 20, వెలుతురు :

ఈ నెల 19 న సూర్యాపేట జిల్లా కోదాడ లో నిర్వహించిన జాబ్ మేళాలో మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 14 మంది వివిధ రంగాలలో అర్హత సాధించి , నియామక పత్రాలు అందుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రవీందర్ తెలిపారు. కళాశాల నుండి 30 మంది విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొనగా ఐదు అంచెల ఇంటర్వ్యూలలో పాల్గొన్న వారిలో 14 మంది విద్యార్థులు ఆఫర్ లెటర్లు అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి జాబ్ మేళాలలో విద్యార్థులు పాల్గొనడం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయిలలో జరిగే ఇంటర్వ్యూలకు ఇది మార్గదర్శకంగా ఉంటుందని అంది వచ్చిన ఏ అవకాశాలను వదులుకోకూడదని విద్యార్థులకు సూచించారు.

హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

హైదరాబాద్ సెప్టెంబర్ 20, వెలుతురు :

నగరంలో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పంజగుట్ట, బేగంపేట, సికింద్రాబాద్, బోరబండ, ఎర్రగడ్డ, కూకట్ పల్లి ప్రాంతాల్లో వర్షం కురిసింది. భారీ వర్షానికి రోడ్లపై నీళ్లు నిలవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, ఎండవేడితో ఉక్కిరిబిక్కిరి అయిన నగర ప్రజలు వర్షం కురువడంతో ఉపశమనం పొందారు.

పోచారంలో సాఫ్ట్వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

ఘట్కేసర్ సెప్టెంబర్ 20, వెలుతురు :

కుటుంబ కలహాల కారణంగా ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకు.సంఘటన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం ఐటీకారిడార్ పోలీసు స్టేషన్ పరిధి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం డివిజన్ సంస్కృతి టౌన్షిప్ సమీపంలోని ఓ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న సంతోష(26) సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నారు. శనివారం రాత్రి చున్నీతో ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆదివారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. మృతురాలి భర్త కూడా సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి.

సత్యమే గెలిచింది ...జగన్ కు తిరుగులేదు

- **టిటిడి లోకల్ అడ్వైజర్ బోర్డు మాజీ మెంబర్ వడ్లోజు వెంకటేష్**

యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 20 (వెలుతురు) :

సత్యమే గెలిచిందని , ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తిరుగు లేదని, దేవుడు సైతం ఆయన వైపునే ఉన్నారని టిటిడి లోకల్ అడ్వైజరీ బోర్డు మాజీ మెంబర్ , వైయస్సార్సీపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు వడ్లోజు వెంకటేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్లో వైయస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో కలిపిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందనే ఆరోపణలు, విమర్శల్లో ఎలాంటి వాస్తవం లేదని ఇటీవల తేలిందని ఆయన అన్నారు. ఇది తమ అందరికీ జగన్ అభిమానులకు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ ప్రకటన రావడంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఆనందోత్సాహాలతో హర్షం ప్రకటిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన యాదగిరిగుట్టలోని వైకుంఠ ద్వారం వద్ద సత్యమేవ జయతే, జగన్ వైపే న్యాయం ఉందంటూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో టీటీడీ లడ్డు ప్రసాదంలో కలిపే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అప్పటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విమర్శించారని అన్నారు. వారి విమర్శలు, ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని విచారణ సంస్థల విచారణలో తేలిపోయిందని అన్నారు. ఇప్పటికైనా వారు వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. తక్షణమే తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ కు వారు క్షమాపణలు చెప్పి, తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. జగన్ వైపే దేవుడు ఉన్నాడని అన్నారు. టీటీడీ లడ్డు ప్రసాదంలో కలిపే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అప్పటి ప్రతిపక్ష నాయకులైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లేనిపోని విమర్శలు చేసి జగన్ ను అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేశారని అన్నారు. అయినా న్యాయం తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ వైపే ఉంది అని అన్నారు. ఈ అంశంపై విచారణ సంస్థలు అన్ని రకాల పరీక్షలు, విచారణలు నిర్వహించిన తర్వాత లడ్డు ప్రసాదంలో కలిపే నెయ్యిలో ఎలాంటి జంతువుల కొవ్వు లేదని తేల్చిందని అన్నారు. న్యాయం జగన్ వైపే ఉందని సత్యం ఎప్పటికైనా గెలుస్తుందని ఆయన అన్నారు. రానున్న కాలంలో తిరిగి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ జగన్ భారీ ఎత్తున విజయం సాధించి, తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. ప్రజలు కూడా జగన్ ముఖ్యమంత్రి కావాలని, జగన్ ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడితేనే ఆంధ్రప్రదేశ్లో అన్ని వర్గాల ప్రజలకు, పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన బాటలో ముందుకు సాగుతూ ఆయన

చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించడంలో జగన్ కు తిరుగులేదని అన్నారు . ఇప్పటికైనా వాస్తవాలు తెలిసిపోయాయని, విచారణ సంస్థలు ఆనాడు టీటీడీ లడ్డు ప్రసాదం లో కలిపిన నెయ్యిలో ఎలాంటి జంతువు కొవ్వు పదార్థాలు లేవని తేల్చిన నేపథ్యంలో ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీ లడ్డు ప్రసాదాన్ని చేతిలో పట్టుకొని అందరికీ ప్రదర్శించారు . సత్యమేవ జయతే , నమో వెంకటేశాయ , జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. పెద్ద ఎత్తున కళాకారులతో ప్రత్యేక వేషాలతో కళా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కళా ప్రదర్శనలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు జగన్ అభిమానులు స్థానికులకు ఈ అంశంపై ఆయన వివరిస్తూ మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానికులు వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలి పూజల దేవుడు వినాయకుడు..

- **మెదక్ సంగారెడ్డి ఆదిలాబాద్ భాజపా ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 20 :

వినాయక నవరాత్రుల మండపాల నిర్వాహకులు మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని మెదక్ సంగారెడ్డి ఆదిలాబాద్ భాజపా ఎమ్మెల్సీ అంజిరెడ్డి పిలుపునిచ్చారు శనివారం రాత్రి శంకర్ పల్లి మున్సిపల్ క్రిస్టల్ వెంచర్ లో ప్రతిష్ఠించిన శ్రీ గణేష్ యూత్ వినాయక మండపాన్ని ఆయన సందర్శించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి బాలగంగాధర్ తిలక్ పుణ్యమా అంటూ ఈరోజు మనం గణేష్ నవరాత్రులను చేసుకుంటున్నామని చరిత్రను గుర్తు చేశారు నవరాత్రులు ఎంత పవిత్రంగా పూజలు చేస్తాము అంతకంటే భక్తి శ్రద్ధలు పవిత్రంగా గణేష్ నిమజ్జనం చేయాలని ఎలాంటి చెడు ప్రశ్నలకు దగ్గర కాకుండా ఊరేగింపులు నిర్వహించుకోవాలని నీతో పలికారు మన హిందూ పండుగలు అన్ని సనాతన ధర్మాన్ని క్రమశిక్షణను భక్తిని ప్రపంచానికి చాటుతాయని నేటి యువతీ యువకులు ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా జరిగిన అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని ప్రసాదం స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాజపా సంగారెడ్డి సీనియర్ నాయకులు దేశ్ముఖ పాండే భాజపా సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి భాజపా ఎండోమెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ భాజపా స్టేట్ కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మనోర్ సింగ్ మండపాల నిర్వాహకులు గణేష్ నిర్వాహకుల పేర్లు... రజినీకాంత్ సాయి ఆదిత్య

సింగ్ స్వాతి రెడ్డి శ్రీకాంత్ నిఖిల్ రెడ్డి అభినవ్ అభిషేక్ రెడ్డి సాయి తేజ సింగ్ సన్నీ హర్షిత్ సాయి సోను సంధ్య అనసూయ భక్తులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

వినాయకుడిని దర్శించుకుని పూజలు చేసిన బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సందీప్ కుమార్

కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 20:

కౌడిపల్లి గ్రామంలోని వినాయక మండపాలను సందర్శించిన టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు (10 వ వార్డ్ మెంబర్) యం. సందీప్ కుమార్. ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆ వినాయకుడిని కోరుకుంటున్నానని అన్నారు. ప్రజలందరూ కూడా దైవభక్తిని అలవర్చుకోవాలని అన్నారు.

తరగతి గది నుంచే నవ సమాజ నిర్మాణం

- విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం: ఎంఈఓ ఎం.డి. జాకీర్ హుస్సేన్

కోహీర్వెలుతురు సెప్టెంబర్ 20 :

చైతన్యవంతమైన, ఆరోగ్యవంతమైన, సమా నత్వంతో కూడిన నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అ త్యంత కీలకమని కోహీర్ మండల విద్యా ధికారి ఎం.డి. జాకీర్ హుస్సేన్ అన్నారు. కోహీర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ 19న నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..

తరగతి గదిలోనే భవిష్యత్ సమాజానికి పునాది వేస్తూ ఉపాధ్యా యులు చేస్తున్న కృషి అమూల్యమైనదని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా బోధనా పద్ధతుల్లోనూ మార్పులు తీసుకు రావాలని సూచించారు. డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, సామర్థ్యాలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినం దించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల అంకితభావం, సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, క్రమశిక్షణను అలవర్చడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

39 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం:

2026–27 విద్యా సంవత్సరంలో కోహీర్ మండలంలో ఉత్తమ సేవలు అందిస్తున్న 39 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఇందులో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఒకరు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలుగురు, స్కూల్ అసిస్టెంట్లు 13 మంది, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 20 మంది, సీఆర్పీ ఒకరు ఉన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు, పూలదండలు, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. వారి విద్యా సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శారద, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకుల ప్రభు, సుచరిత, షబానా బేగం, శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయ సంఘ నాయకులు రాంచందర్, సురేందర్, మోయి నోద్దీన్, మేకల శ్రీనివాస్, సురేష్, తిరుమలేష్, శ్రీధర్‌నాథ్, ప్రసన్న, విఠల్ పాల్గొన్నారు. పలువురు ఉపాధ్యాయులు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఉపముఖ్యమంత్రి బట్టి కలిసిన సంగారెడ్డి జిల్లా

నూతన డీసీసీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

- పలువురి మంత్రులకు కలిసిన సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 20 :

సంగారెడ్డి జిల్లా :- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ (సీతక్క), జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గార్లను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. తనపై నమ్మకంతో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తూ, పార్టీని జిల్లా వ్యాప్తంగా మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్,నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

పండరి రెడ్డి, విఠల్ రావు పాటిల్ నగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న గ్రామస్తుడికి సర్పంచ్ అండ

- ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన అర్షద్ జామా పటేల్...
- ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందేలా కృషి...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్రామస్తుడిని సంగారెడ్డి జిల్లా మాడిగి గ్రామ సర్పంచ్ అర్షద్ జామా పటేల్ పరామర్శించి ధైర్యం చెప్పారు. గుండె నొప్పితో బాధపడుతూ జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆయన ఆస్పత్రికి వెళ్లి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చికిత్సకు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్న సర్పంచ్.. బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం అందేలా అవసరమైన సహకారం అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారు. కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా అర్షద్ జామా పటేల్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న సమయంలో ఎవరూ అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గ్రామస్తులకు అవసరమైన

సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.అనారోగ్యంతో ఉన్న గ్రామస్తులను స్వయంగా పరామర్శిస్తూ వారికి అండగా నిలుస్తున్న సర్పంచ్ అర్షద్ జామా పటేల్ తీరును పలువురు అభినందించారు.

అకాల వర్షానికి నేలకొరిగిన చెరుకు..

రైతుకు పరిహారం ఇవ్వాలి

- న్యాల్కల్ మండలం గంగ్వార్‌లో నాలుగు ఎకరాల పంట నష్టం...
- రూ.4 లక్షల వరకు నష్టపోయినట్లు అంచనా...
- బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ మోడీ డిమాండ్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

అకాల వర్షాలతో నేలకొరిగిన చెరుకు పంటకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ మోడీ డిమాండ్ చేశారు. న్యాల్కల్ మండలం గంగ్వార్ గ్రామానికి చెందిన రైతు శ్రీకాంత్ రెడ్డి సాగు చేసిన సుమారు నాలుగు ఎకరాల చెరుకు తోట ఇటీవల కురిసిన అకాల వర్షానికి పూర్తిగా నేలకొరిగి తీవ్రంగా దెబ్బతిన్నట్లు

తెలిపారు.చేతికొచ్చిన దశలో ఉన్న చెరుకు పంట దెబ్బతినడంతో రైతుకు సుమారు రూ.4 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ కూలీల ఖర్చులతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో అకాల వర్షం కారణంగా పంట నష్టపోవడంతో రైతు కుటుంబంపై మరింత ఆర్థిక భారం పడిందన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి:

వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గంగ్వార్ గ్రామాన్ని సందర్శించి దెబ్బతిన్న చెరుకు పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మల్లేష్ గంగ్వార్ మోడీ కోరారు. పంట నష్టంపై పంచనామా నిర్వహించి, నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న రైతు శ్రీకాంత్ రెడ్డికి తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అకాల వర్షాల ప్రభావంతో నష్టపోయిన ఇతర రైతుల పంటలను కూడా అధికారులు వెంటనే పరిశీలించాలని కోరారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందించి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

చిట్టి చిట్టి చేతులతో కన్నుల పండుగగా వినాయక నిమజ్జనం

- చిన్నారి గణపయ్య కమిటీ ఆధ్వర్యంలో చిన్నపిల్లల నిర్వహణ

కొడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 20:

మండల కేంద్రంలోని కొత్త కాలనీలో గత సంవత్సరం నుండి చిన్నపిల్లలు వారి చిట్టి చేతులతో చందాలు వేసుకొని, మండపాన్ని ఏర్పాటు చేసుకొని వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి నియమనిష్ఠతో ఉదయం, సాయంత్రం పూజలతో మాకు మంచిగా చదువులు రావాలని, మంచి ఉద్యోగాలు రావాలని విఘ్నేశ్వరుడిని కొలిచారు. ఏడు రోజుల పూజలు చేసిన అనంతరం వినాయకుడిని నిమజ్జనం

చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. భక్తికి చిన్న పెద్ద తేడా లేదని వారిని చూస్తే అర్థమవుతుంది. ఈ కమిటీ సభ్యులు, త్రిజల్ తేజ్, సాత్విక్, సృజన్, విన్ మై, నేహా, చైత్రిక, శ్రీనాథ్, కృతిక్, నిహాల్, కిరణ్, వర్షిత్, సాత్విక్, సాగర్ లు ఉన్నారు.

గణనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రత్యేక పూజలు

- పలు గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే...
- ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగాసంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో పలు గణేష్ మండపాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సందర్శించారు. వివిధ గణేష్ ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి, గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావుతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప పాల్గొని గణేశుడిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగిపోవాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన కోరారు.ఈ

కార్యక్రమాల్లో కౌన్సిలర్లు అన్నపూర్ణ అశోక్ శేరి, యాకూబ్, అబ్దుల్లా, నాయకులు మంజుల వెంకట్, ముత్యాల గణేష్‌తో పాటు వివిధ గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రుక్మాపూర్ వక్ఫ్ బాధితులకు హిందూ సమాజం అండగా నిలవాలి

- బాధితుల భూములను ప్రభుత్వం వక్ఫ్ పరిధినుండి తొలగించాలి
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి
- రుక్మాపూర్‌లో నివాస గృహాలపై అక్రమ వక్ఫ్ నమోదును తక్షణమే తొలగించాలి: బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

వెలుతురు రుక్మాపూర్ (చొప్పదండి) సెప్టెంబర్ 20:

చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 18 పరిధిలోని 4 ఎకరాల నివాస స్థలాలు, గృహాలను ఎలాంటి ఆధారాలు లేకుండా వక్ఫ్ బోర్డు ఖాతాలో నమోదు చేయడం దుర్మార్గమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాగంపేట మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మండల బీజేపీ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల బృందం రుక్మాపూర్ గ్రామాన్ని సందర్శించి, వక్ఫ్ నమోదు వల్ల తీవ్ర ఆందోళనలో ఉన్న బాధితులను పరామర్శించి వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ — సుమారు 60 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన అన్నంరాజు కుటుంబీకుల వద్ద దళిత, బహుజన వర్గాలకు చెందిన దాదాపు 40 మంది గ్రామస్తులు సర్వే నెంబర్ 18లోని 4 ఎకరాల భూమిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేశారని గుర్తుచేశారు. గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకుని, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించుకుని అక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వీరిలో పలువురు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్లు కూడా పొందారని పేర్కొన్నారు. ఖాస్రా పహాణీ నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చేంత వరకు రికార్డుల్లోని పట్టా, కబ్జా కాలమ్‌లలో పట్టాదారుల పేర్లే స్పష్టంగా నమోదై ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అలాంటి భూమిని 2020లో రెవెన్యూ అధికారులు ఏ ఆధారాలతో అకస్మాత్తుగా వక్ఫ్ బోర్డు ఖాతాలో చేర్చారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేని సర్వే నెంబర్ 18ని తక్షణమే వక్ఫ్ బోర్డు రికార్డుల నుంచి తొలగించి, తిరిగి బాధితుల పేర్లపైనే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని, చొప్పదండి మండల హిందూ సమాజం కూడా బాధితులకు పూర్తి మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాండ్ల సతీష్, కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేశ్, ఎడ్ల సురేష్, దొంతీసారపు సంపత్, పెద్ది వీరేశం, ఓర్గల తిరుపతి బాధితులు బియ్యాల వెంకటేష్, సందనవేని కొమురయ్య, దాడి మల్లయ్య, దాడి కొమురయ్య, లంకా చంద్రమౌళి, దాసరి చంద్రశేఖర్, మెండే మహేందర్, బొమ్మిడి వినయ్, కొండ మల్లేశం, సందనవేణి బక్కయ్య, ముద్దం చందు, పాలకుర్తి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తుల పాగా..!

- సర్వే నం.305/2లో అక్రమంగా భూమి చదును.. లారీ పార్కింగ్‌కు అద్దెకు ఇచ్చి లక్షల్లో ఆర్జిస్తున్నారన్న ఆరోపణలు

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:

ప్రభుత్వ భూమిపై ప్రైవేటు వ్యక్తుల కన్ను పడిందన్న ఆరోపణలు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో కలకలం రేపుతు న్నాయి. పట్టణంలోని బీదర్ చౌరస్తా సమీపంలో ఉన్నస ర్వే నంబర్ 305/2లోని సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూ మిలో కొంతకాలంగా అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయ న్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా చదును , లారీలు నిలిపేందుకు ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇ స్తూ నెలకులక్షల రూపాయలు ఆర్జిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

చదును చేసి.. లారీ పార్కింగ్‌కు అద్దెకు..!

విలువైన ప్రభుత్వ భూమిని ఎలాంటి అనుమతులు లేకుండా చదును చేసి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఆ స్థలాన్ని లారీ పార్కింగ్ కోసం ఇతరులకు అద్దెకు ఇస్తూ అక్రమంగా ఆదాయం పొందుతున్నారని స్థానికులు చెబుతున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఇలా ప్రైవేటు అవసరాలకు వినియోగిస్తుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల తీరుపై అనుమానాలు:

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్నట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద విస్తీర్ణంలో భూమి చదును చేసి వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కోట్ల విలువైన భూమిపై కన్ను..!

బీదర్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములకు భారీ విలువ ఉండటంతో అక్రమార్కుల కన్ను పడిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం లారీ పార్కింగ్ పేరుతో కొనసాగుతున్న కార్యకలాపాలు భవిష్యత్‌లో ప్రభుత్వ భూమి పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లే పరిస్థితికి దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

లోతైన విచారణకు డిమాండ్:

సర్వే నంబర్ 305/2లోని ప్రభుత్వ భూమిపై జిల్లా యంత్రాంగం తక్షణమే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. భూమి రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ భూమి విస్తీర్ణాన్ని నిర్ధారించడంతో పాటు అక్కడ జరుగుతున్న కార్యకలాపాలకు అనుమతులు ఉన్నాయా? నెలకు ఎంత మేరకు ఆదాయం వస్తోంది? అనే అంశాలపై సమ గ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమంగా ప్రభుత్వ భూమిని వినియోగిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ కార్యకలాపాలకు సహకరించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులైన అధికారులపైనా చర్య లు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, విలు వైన భూమి అన్యాక్రాంతంకా కుండా వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పాశం హనుమంతు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన
బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్

- మంగళ్‌పల్లి–పటేల్‌గూడ సింగిల్ విండో మాజీ చైర్మన్ పాశం హనుమంతు గౌడ్ గారి మృతి పట్ల బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 20:
బుధవారం శ్రీ పాశం హనుమంతు గౌడ్ గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీ తుళ్ళ వీరేందర్ గౌడ్ గారు ఆదివారం రోజున పటేల్‌గూడ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి హనుమంతు గౌడ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన సతీమణి శ్రీమతి పాశం కలమ్మ, కుమారులు పాశం శ్రీనివాస్ గౌడ్, పాశం సాంబశివుడు గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ తుళ్ళ దేవేందర్ గౌడ్ గారితో పాశం హనుమంతు గౌడ్ కుటుంబానికి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని తుళ్ళ వీరేందర్ గౌడ్ గారు గుర్తు చేసుకున్నారు. శ్రీ తుళ్ళ దేవేందర్ గౌడ్ గారికి పాశం హనుమంతు గౌడ్ గారు ప్రధాన అనుచరుడిగా ఉంటూ, తమ కుటుంబంతో ఎంతో సన్నిహితంగా మెలిగారని, వారి మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం, సేవా సంబంధాలను ఎన్నటికీ మరువలేమని పేర్కొన్నారు.హనుమంతు గౌడ్ గారి మృతి కుటుంబానికి, బంధుమిత్రులకు తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నారాయణ యాదవ్, మంగళ్‌పల్లి–పటేల్‌గూడ మాజీ సర్పంచ్ మరియు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు, ఇబ్రహీంపట్నం మండల మాజీ MPP దొంకని పద్మ ఈశ్వర్ గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ దొంకని దర్శన్ గౌడ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి, పాశం లింగం గౌడ్, పాశం కిషోర్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, జంగయ్య, కిషోర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

గురువు స్థానాన్ని ఏఐ లాంటివి భర్తీ చేయలేవు

- లయన్ రాజేంద్ర ప్రసాద్
- లయన్ 320 బి డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయది నోత్సవ వేడుకలు
- 100 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారాలు

సికింద్రాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:
ఏఐ లాంటి సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికి గురువుకు ఉన్నటువంటి ఉన్నతమైన స్థానాన్ని భర్తీ చేయలేదని లయన్స్ క్లబ్ అఫ్ ఇంటర్నే షనల్ 320 జోనల్ తాజా మాజీ చైర్మన్ లయన్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. లయన్స్ క్లబ్ 320 బి డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని లయన్స్ భవన్ లో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్ రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుంచి గుర్తించిన 100 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. గురువు ఎప్పుడు కూడా తన స్థానం తగ్గిందని భావించొద్దన్నారు. కినోట్ స్పీకర్ 320 బి మాజీ గవర్నర్ విజయకుమార్ శెట్టి మాట్లాడుతూ గురువు స్థానం అనేది పురాణాల్లో ఉన్నాదని గుర్తు చేశారు. శ్రీకృష్ణుడు విశ్వ గురువుగా ప్రఖ్యాతి పొందారన్నారు. ఆయన అంశల పుట్టారో ఏమోకాని సర్వేపల్లి రాదాకృష్ణ కృష్ణుడి పేరుతో నేటి కాలానికి గురువుగా మారారాని కొనియాడారు.

కార్యక్రమంలో 320 బి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రెడ్డి , ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మధుమిత, బిర్రు ఆంజనేయులు, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జాతి జనగణన లో ఓబీసీ కాలమ్ ను చేర్చాలి

- హైదరాబాదులోని టూరిజం ప్లాజాలో జరిగిన జాతీయ ఓబీసీ ప్రతినిధుల సభలో మాట్లాడుతున్న బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్
- జంతువులకు లెక్కలు ఉంటాయి కానీ ఓబీసీలకు లెక్కలు వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని ప్రశ్నించిన లింగం గౌడ్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:
ఓబీసీల జనాభా ఎంత ఉందో తేలితేనే వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో దక్కవలసిన వాటా ఎంతో తేలుతుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జాతి జనగణలో ఓబీసీ కాలమును చేర్చాలని కోరుతూ ఈరోజు హైదరాబాదులోని టూరిజం హరిత ప్లాజాలో జరిగిన జాతీయ ఓబీసీ ప్రతినిధుల సభలో లింగం గౌడ్ మాట్లాడారు. ఒక ప్రధాని బీసీ గా ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం జంతువులను లెక్కిస్తుంది గాని జనాభాలో సగ భాగమైనటువంటి ఓబీసీలను లెక్కిస్తానికి మాత్రం ఎందుకు భయపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఓబీసీల లెక్కలు తేల్చకుంటే కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామన్నారు.

నిబంధనలు పాటించండి.. అక్రమ నిర్మాణాలను అరికట్టండి

- ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (వెలుతురు):
హైదరాబాద్‌తో పాటు పరిసర మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాల కబ్జాలను తక్షణమే అరికట్టాలని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్లకు ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాల వల్ల భవిష్యత్తులో నగరానికి వరద ముప్పు, పర్యావరణ నష్టం వాటిల్లే ప్రమాదముందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలకు విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ కనెక్షన్లతో పాటు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వకూడదని, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, బాధ్యులైన బిల్డర్లతో పాటు నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ హైకోర్టులో పిల్ (PIL) దాఖలు చేస్తామని ముప్పిడి నవీన్ కుమార్ హెచ్చరించారు.

ద్వారకాపురి కాలనీలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఉప్పల్, సెప్టెంబర్ 20(వెలుతురు):
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ద్వారకాపురి కాలనీ గణనాథుడి మండపం వద్ద నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు సమర్పించిన భరతనాట్యం, మహిళల కోలాటం తదితర సాంప్రదాయ నృత్యాలు భక్తులను అలరించాయి. స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రదర్శనలను తిలకించి, కళాకారుల ప్రతిభను అభినందించారు. ఇలాంటి వేడుకలు సాంప్రదాయ కళలను ప్రోత్సహించడంతో పాటు పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో చిన్నారులు విద్య, కళారంగాల్లో మరింతగా రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు, చిన్నారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

సైబరాబాద్ లో వీకెండ్–స్పెషల్ డ్రంక్ & డ్రైవ్..
80 మందిపై కేసులు

సైబరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ADCP అడ్మిన్, జి నరేందర.ఈ డ్రైవ్‌లో భాగంగా 80 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.62 ద్విచక్ర వాహనదారులు,02 ఆటోలు,16 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే —63 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -09 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -08 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత –2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (14.09.2026 to 19.09.2026) లో 142 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.12 మందికి జరిమానా, జైలు శిక్ష, 00 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,130 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

రహదారుల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట

- ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి వాకిటి శ్రీహరి

దేవరకద్ర, వెలుతురు సెప్టెంబర్ 20:
రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర క్రీడలు, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. దేవరకద్రలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.ప్రాంతీయ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి తెలిపారు. కురుమూర్తి స్వామి ఆలయానికి మెరుగైన రహదారి సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మదనాపురం వద్ద రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన ఊకవాగు వంతెనను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత పాలనలో నాసిరకం మౌలిక వసతులు నిర్మించారని విమర్శించిన మంత్రి.. ప్రస్తుతం నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యం

మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల నిర్వహణకు అవకాశాలు కల్పిస్తున్నామని, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణలోనూ మహిళా సంఘాలకు అవకా శాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకాల మహిళల అందిస్తున్నామని పేర్కొన్నారు.

విద్యకు భారీగా నిధులు

పేద విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రతి నియోజకవర్గంలో రూ.250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. విద్యార్థుల కాస్మోటిక్, డైట్ ఛార్జీలను పెంచడంతో పాటు పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి పేద కుటుంబానికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. రాష్ట్రంలోని పేదలకు నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రాంతీయ పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయని, 138 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో కొనసాగుతుందని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ సొంత ఇంటి ఆడబిడ్డకు న్యాయం చేయలేని వారు రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. తమకు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు.

బీసీల హక్కుల కోసం దేశవ్యాప్త
ఐక్య పోరాటం అవసరం: పొన్నం ప్రభాకర్

- 2027 జనాభా లెక్కల్లో ప్రత్యేక ఓబీసీ కాలమ్ చేర్చి కులగణన చేపట్టాలి
- బీసీల జనాభా ప్రాతిపదికన న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలి: జాతీయ ఓబీసీ సదస్సు

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 20:
బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటం అవసరమని జాతీయ ఓబీసీ సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్లో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీల వాస్తవ జనాభాను శాస్త్రీయంగా లెక్కించినప్పుడే జనాభా ప్రాతిపదికన వారికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో "ఓబీసీ జనాభా గణనపై కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలు–ఓబీసీల తక్షణ బాధ్యతలు, భవిష్యత్ కార్యాచరణ" అంశంపై జాతీయ ఓబీసీ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, వివిధ ఓబీసీ సంఘాల జాతీయ నాయకులు, మేధావులు, ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఓబీసీ నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లోని ఓబీసీ ఫోరం ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై పోరాడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో బీసీల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.బీసీల జనాభాకు అనుగుణంగా వారికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన ప్రక్రియను పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా బీసీ నాయకులు, మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి హక్కుల సాధనకు కృషి చేస్తున్న జాజుల శ్రీనివాస్, ఆయన సహచరులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

మార్చురీలో మృతదేహాన్ని కొరికిన ఎలుకలు

వర్ధన్నపేట వెలుతురు సెప్టెంబర్ 20:
పోస్టుమార్టం నిర్వహించేందుకు మార్చురీకి తీసుకెళ్లిన మృత దేహం కంటిని ఎలుకలు కొరికేశాయి. ఈ ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో చోటు చేసుకుంది. శనివారం రాత్రి రాయపర్తిలో వాహనం ఢీకొని గారే వీరయ్య మృతి చెందాడు. పోస్టుమార్టం నిర్వహించేందుకు వర్ధన్నపేట మార్చురీకి తరలించగా.. ఈ ఘటన చోటు చేసుకుంది. పోస్టుమార్టం గదిలో కనీస వసతులు లేకపోవడంపై మృతుడి బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.